విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : అదనపు కలెక్టర్ పూర్ణచందర్

వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 24 : ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ హెచ్చరించారు. శనివారం దేవరకొండ ఏరియాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం అర్ధరాత్రి నేరేడుగొమ్ము మండలం నుంచి డెలివరి కోసం దేవరకొండ ఏరియాస్పత్రికి రాగా నల్లగొండకు వెళ్లాలని చెప్పడం పట్ల జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యం కోసం వచ్చే వారికి సత్వర వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం వార్డులను పరిశీలించి అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ల్యాబ్, ఎక్స్‌రే విభాగాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఏరియాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ మంగ్తానాయక్, వైద్యులు ఉన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

● డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఆగస్టు 24 : మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన నెల వారి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బ్యాంకు లింకేజీలో కనగల్ మండలం ఉత్తమ పనితీరుతో వార్షిక లక్ష్యం 95 శాతం పూర్తి చేసిందని దీనికి సిబ్బంది పనితీరే కారణమన్నారు. మండలంలో స్త్రీనిధి రుణాలు 215.00 లక్షలు బకాలున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ బకాయిలను 3నెలల్లో వసూలు చేయాలని వీఓఏలు, సీసీను ఆదేశించారు. దాంతో పాటు మహిళా సంఘాలకు నెల రోజుల్లో 500 మంది వ్యాపారాలు వ్యక్తిగత రుణాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, సీసీలు వసంత, ప్రభాకర్, విజయ, నర్సింహ, ఏపీఎం సంకు హరి, డీపీఎం రామలింగయ్య, ఏపీఓ సుధాకర్, ఎంపీఓ సుమలత ఉన్నారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

గోలి శోభన్‌బాబు (ఫైల్)

నిడమనూరు, ఆగస్టు 24 : ట్రాక్టర్ పల్టీ కొట్టిన ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన తుమ్మడం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన గోలి శోభన్‌బాబు (38) అదే గ్రామానికి చెందిన రైతు సిద్దపంగు సైదులు కు చెందిన ఎకరం వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ పుల్‌వీల్స్‌తో శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో దమ్ము చేస్తుండగా బురద మడిలో ట్రాక్టర్ దిగబడిపోయింది. ట్రాక్టర్ ఎంతకూ కదలక పోవడంతో బురద మడి నుంచి వెలికి తీసేందుకు పుల్‌వీల్స్ కింద కర్రలు పెట్టి ట్రాక్టర్ ను శోభన్ బాబు వేగంగా ముందుకు నడపడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి బురదలో కూరు కుపోయిన శోభన్‌బాబు అక్కడికక్కడే మృతి చెందాడు.సమీప రైతులు పరుగెత్తుకొచ్చి శోభన్‌బాబు ను వెలికి తీసేందుకు యత్నించినా సాధ్యం కాలేదు. హుటాహుటిన జేసీబీని రప్పించి ట్రాక్టర్ ను జేసీబీ సాయంతో బయటకు లాగి బురదలో కూరుకుపోయిన శోభన్ బాబు ను బయటకు తీసుకొచ్చారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయి విగత జీవిగా మారిన శోభన్‌బాబు ను చూసి హతాశులయ్యారు. శోభన్‌బాబుకు భార్య రాధ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖాన కు పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ,జె.గోపాల్ రావు తెలిపారు.

'వెల్మినేడులో రెండు అండర్ పాసింగ్‌లో ఏర్పాటు చేయాలి '

చిట్యాల, ఆగస్టు 24: మండలంలోని వెలిమినేడు స్టేజీ వద్ద జాతీయ రహదారిపై రెండు అండర్ పాసింగ్‌లు ఏర్పాటు చేయాలని వెలిమినేడు మండల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు దేశబోయిన నర్సింహ శనివారం ఒక ప్రకటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. మేజర్ గ్రామ పంచాయతీ వెలిమినేడులో ఒకే అండర్ పాసింగ్ ఇవ్వడం వల్ల ప్రజలు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఆంజనేయ స్వామి ఆలయం, పిట్టంపల్లి కమాన్‌ల వద్ద హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని, సర్వీసు రోడ్డు వెంట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరాడు

అప్పాజిపేటలో గీతకార్మికులకు శిక్షణ

సేఫ్టీ మోకులతో తాళ్లను ఎక్కుతున్న గీతకార్మికులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 24 : మండలంలోని అప్పాజీపేటలో గీతకార్మికులకు కాటమయ్య రక్ష సేఫ్టీ మోకుల ట్రైనింగ్ శనివారం నల్లగొండ ఎక్సైజ్ సీఐ ప్రసాద్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని గీతకార్మికులకు కాటమయ్య రక్ష సేఫ్టీ మోకులతో ట్రైనింగ్ ఇచ్చి,వారికి మోకులను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ , మొల్కపురి శ్రీకాంత్ , సొసైటీ అధ్యక్షుడు కల్లూరి నగేశ్ గౌడ్, రాపర్తి సతీశ్ గౌడ్, కల్లూరి సైదులు, పంజాల ఆమరేందర్ గౌడ్, గీతకార్మికులు పాల్గొన్నారు.

'మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియామకంపై హర్షం'

మిర్యాలగూడ, ఆగస్టు 24: మిర్యాలగూడకు సబ్ కలెక్టర్‌ను నియమించడం పట్ల బీసీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు బంటు సైదులు, మారం శ్రీనివాస్, రాపోలు పరమేష్, కోల సైదులు మాట్లాడారు. మిర్యాలగూడ జిల్లా కోసం అన్ని సామాజిక ప్రజలు వివిధ రకాలుగా పోరాటాలు చేశారని, పోరాట ఫలితంగానే సీఎం రేవంత్‌రెడ్డి మిర్యాలగూడకు సబ్ కలెక్టర్‌ను నియమించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి కసం ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. దీని వల్ల ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతా యన్నారు. కార్యక్రమంలో సత్యం, దాసరాజు జయరాజు, తోట వెంకటేశ్వర్లు, చల్లా సోమలింగంయాదవ్, అమృతం రవీందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

● వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి ● ఎస్పీ శరత్ చంద్ర పవార్

చర్లపలిలో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 24 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లుఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ– చర్లపల్లి గ్రామ మధ్యలో నుంచి రోడ్డు ఉన్నందున అక్కడి జంక్షన్ నుంచి పాదచారులు, వాహనదారులు ఇరువైపులా వెళ్లే క్రమంలో ప్రమాదాలకు గురవుతుండడంతో ఎన్ఏఎం, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ప్రమాదాలు జరుగకుండా పాదాచారులు పీజీఆర్ రెలింగ్ ఏర్పాటు చేసే క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ లైటింగ్, బ్లింకింగ్ లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, వేగ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే జాతీయ, రాష్ట్రీయ రహదారుల పైన యాక్సిడెంట్ ప్రోన్, బ్లాక్ స్పాట్ ఏరియాలు గుర్తించి ప్ర మాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట నల్లగొండ టూటౌన్ సీఐ డానియల్ కుమార్, రూరల్ ఎస్ఐ సైదాబాబు, ఆర్‌అండ్‌బీ డీఈ గణేశ్, ఏఈ దినేశ్, ఎన్ఎఎం స్ట్రేస్ రోడ్డు ఇంజినీర్ మదార్, సాదుల్ల, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, ఆగస్టు 24 : విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 లైన్‌ల మరమ్మతు నిమిత్తం ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దారుషాపాకాలనీ, భారత్‌గ్యాస్, శంషునగర్, గవర్నమెంట్ ఆస్పత్రి బస్టాండ్, డాక్టర్స్‌కాలనీ, అన్సార్‌కాలనీల్లో సరఫరా నిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

బైక్‌లు ఢీ కొని వ్యక్తి మృతి

నీలగిరి, ఆగస్టు 24 : బైకులు ఢీ కొని వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నల్లగొండ పట్టణ శివారులోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన కుందూరు రవీందర్‌రెడ్డి(50)నల్లగొండ చైతన్యపురి కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఉదయం తన స్నేహితుడు ఎర్ర వెంకట్‌రెడ్డిని తీసుకొని స్వగ్రామం యాచారం వెళ్లి రాత్రి నల్లగొండకు వస్తున్నాడు. అదే సమయంలో నల్లగొండకు చెందిన రేబెల్లి నాగరాజు అతడి స్నేహితుడు మిర్యాల సాయిని తీసుకుని బైక్‌పై సాగర్‌వైపు వెళ్తున్నారు. ఫంక్షన్ వద్ద వెంకట్‌రెడ్డి రోడ్డు మలుపు తిరుగుతుండగా వేగంగా వచ్చిన నాగరాజు బైక్ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. అందులో రవీందర్‌రెడ్డి చికిత్స పొందుతూ చనిపోయాడు. వెంకట్‌రెడ్డి, రేబెల్లి నాగరాజు పరిస్థితి విషమంగానే ఉంది. మిర్యాల సాయికి స్వల్ప గాయాలయ్యాయి. రవీందర్‌రెడ్డి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఘటన స్థలాన్నికి చేరుకున్నారు. అక్కడ క్షత్రగాత్రులను తన వాహనంలో ఆసుపత్రులకు తరలించి మానవత్వం చాటుకున్నాడు.

లారీ బైక్‌ను ఢీ కొనడంతో మరొకరు..

చిట్యాల, ఆగస్టు 24 : లారీ బైక్‌ను ఢీ కొనడంతో వ్యక్తం మృతి చెందాడు, స్థానిక ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం నీర్నెంల గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ చిప్పలపల్లి కృష్ణ య్య (55) శనివారం మధ్యాహ్నం రామన్నపేట నుంచి చిట్యాలకు బైక్‌పై వస్తున్నాడు. చిట్యా ల శివారులోని ఐడియల్ కంపెనీ సమీపంలో లారీ అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్ర మాదంలో కృష్ణయ్య అక్కడికక్కడే మృ తి చెం దాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి కుమారుడు నాగరాజు ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 : మండలకేంద్రానికి చెందిన ఎండీ ఆజామ్‌ఖాన్ గుండె ఆపరేషన్ అయ్యింది. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు పట్టణంలోని నలంద విద్యాలయంలో 2002-03 బ్యాచ్ 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం దవాఖానకు వెళ్లి పరామర్శించి రూ. 45 వేలు అందించారు. కార్యక్రమంలో గుంటోజు రమేశ్, ప్రేమ్‌చందర్ రాజు, చిలక శ్రీను, రాజు, సతీశ్, మధు, రాము పాల్గొన్నారు.

సెమ్స్ ఒలింపియాడ్‌లో రాగూర్ విద్యార్థుల ప్రతిభ

చిట్యాల, ఆగస్టు 24 : రాష్ట్ర సెమ్స్ ఒలంపియాడ్‌లో చిట్యాలలోని రాగూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ శనివారం ఒక ప్రకటనతో తెలిపారు. పాఠశాలకు చెందిన పొట్లపల్లి సాయి యశ్వంత్ 4వ ర్యాంకు, పీ. గాయత్రి, 8వ ర్యాంకు, ఏ.సిద్ధార్థ, ఎండీ ఆదిబా, ఏ.తేజశ్రీ, బీ.వెన్నెల జోనల్ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒలింపియాడ్ సంస్థ అందజేసిన బహుమతులను విద్యార్థులకు శనివారం ఆయన అందజేశారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 24: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల సెంటర్ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందడానికి దరఖాస్తుల స్వీకరిస్తున్న పాఠశాల హెచ్ఎం, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సెంటర్ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. వివరాలకు పాఠశాల ఉపాధ్యాయుడు, స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ జార్జిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిలో రైస్ మిల్లర్లు భాగస్వాములు కావాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 24: ఆదాయంలో ఒక శాతం ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులకు అందించి అభివృద్ధిలో రైస్ మిల్లర్స్ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. స్థానిక ఓ ప్రైవేట్ హోటల్‌లో రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ రేపాల అంతయ్య క్లబ్ అధ్యక్షుడిగా, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలిగా రేపాల అనంతలక్ష్మి ప్రమాణస్వీకారం చేశారు. వారిని ఎమ్మెల్యే శాలువా, పూలమాలలతో సన్మానించి మాట్లాడారు. రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి యారాగొర్ల నరేందర్, ఇన్నర్‌వీల్ ప్రధాన కార్యదర్శిగా యారాగొర్ల మానిక ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఎన్నికల అధికారి టి.రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, సుమిత్రాకుమార్, రేపాల మధుసూదన్, బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్, వెంకటరమణచౌదరి, మంచుకొండ వెంకటేశ్వర్లు, రాయపూడి భవాని, ఉమా శేఖర్, రంగా హరినాథ్, రంగా రంజిత్, కర్నాటి లక్ష్మీనారాయణ, గుడిపాటి నవీన్, రాజేందర్, దయాకర్, సీతాకుమారి, రాయపూడి లవకుమార్, శ్రీనివాస్, రామ్మూర్తి, రేపాల పురుషోత్తం, రేపాల వెంకటేశ్ పాల్గొన్నారు.

హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో 2 కే రన్

బస్టాండ్ ఆవరణలో మానవహారంగా నిల్చోన్న విద్యార్థులు విద్యార్థులు

దేవరకొండరూరల్, ఆగస్టు 24 : హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం వాక్ ఫర్ ఏ కాజ్ 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ డివిజనల్ జడ్జి కేవీఎస్ మోహన్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మీనాక్షి హోటల్ నుంచి బస్టాండ్ వరకు ఈ రన్ నిర్వహించారు. అనంతరం కోలకత్తాలో జూనియర్ డాక్టర్‌హత్యకు నిరసనగా 2 నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలను విద్యార్థులకు వివరించారు. సంస్థ అధ్యక్షుడు అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్ల లోపు చిన్నారులకు ఏదైనా సమస్య వచ్చి ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న, పేదరికంలో ఉండి చదువుకోలేకపోతున్న విద్యార్థులకు సహాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, హెచ్‌హెచ్ఏ సభ్యులు, వివిధ పాఠశాలల విధ్యార్థులు పాల్గొన్నారు.

'వినియోగదారులతో సత్ప్రవర్తనతో ప్రవర్తించాలి'

మర్రిగూడ పెట్రోల్ పంప్‌లో కొలతను పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

మర్రిగూడ,ఆగస్టు 24 : పెట్రోల్ పంప్‌కు వచ్చే వినియోగదారులతో ఆపరేటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని నల్లగొండ, నాంపల్లి సివిల్ సప్లయ్ ఆర్ఐలు లింగస్వామి, సైదులు అన్నారు.మండలంలోని శివన్నగూడెం, మర్రిగూడ పెట్రోల్ పంప్‌లను శనివారం వారు తనిఖీ చేశారు. పెట్రోల్,డీజిల్ కొలతను పలు రకాల పద్ధతులలో తూనికల ద్వారా కొలిచారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిడమనూరు, ఆగస్టు 24 : మండలంలోని జంగాలవారి గూడెం గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త మేరెడ్డి కేశవరెడ్డికి చెందిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ సిరిశాల మల్లేశ్ శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి రహదారులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రూపని కృష్ణ, నాయకులు ఓర్వాల సైదాచారి, యాకూబ్ అలీ, సిరిశాల యాద గిరి, భాస్కర్, సోమయ్య, నర్సింహ, ఆల్లేటి కృష్ణ, కల్లెం శ్రీను, జానయ్య తదితరులున్నారు.

ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందంపేట, ఆగస్టు 24 : మండలంలోని ముడుదండ్ల గ్రామానికి చెందిన నకిరేకంటి బక్కయ్య, ఎలిజర్ల రామస్వామి ఇటీవల మృతి చెందారు ఈ మేరకు బీఆర్ఎస్ చందంపేట మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి శనివారం ఎలిజర్ల రామస్వామి కుటు ంబానికి రూ.10 వేలు, నకిరేకంటి బక్కయ్య కుటుంబానికి రూ.5వేలను అందజేయగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఇప్ప గోపాల్ రెడ్డి, శ్రీధర్‌రావు, మారెడ్డి, దామెర శ్రీను, కృష్ణమాచారి, మురళి, యాదయ్య, శ్రీను తదితరులున్నారు.

ప్రకృతి జీవన విధానంపై విద్యార్థులకు అవగాహన

నార్కట్‌పల్లి, ఆగస్టు 24: ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రకృతి జీవన విధానం పై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రకృతి సిద్ధంగా జీవించి అనారోగ్యాల పాలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మిర్యాలగూడ, ఆగస్టు 24: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టనంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద శనివారం తెల్లవారుజామున జరిగింది. మృతుని కుటుంబసభ్యులు, ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈదులగూడ కాలనీకి చెందిన జాదవ్ వాన్‌రాజ్(39) తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వాన్‌రాజ్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని సోదరుడు హరీశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

● అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బాలూనాయక్

గంగానదికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 24: గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నేరేడుగొమ్ము, డిండి, దేవరకొండ మండలాల ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, పరిసరాల పరిశుభ్రతకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓలు డానియేల్, నీలిమ, సరోజ, నాయకులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, హరికృష్ణ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గంగానదికి పూజలు

చందంపేట : నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని కృష్ణా పుష్కరాల ఘాట్ సమీపంలోని గంగా సమేత శ్రీ కేదరేశ్వరస్వామి గంగానది హారతిలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని హారతి ఇచ్చారు. బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ యుగేందర్‌రెడ్డి, ముక్కమల వెంకటయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, లోకసాని కృష్ణ, బావోజి జీవన్, పాపానాయక్, యాదయ్య పాల్గొన్నారు.

ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

దేవరకొండరూరల్ : మండలంలోని పెంచికల్‌పహాడ్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బాలూనాయక్ శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, మెనూ, పరిసరాల పరిశుభ్రత, విద్యపై ఆరా తీసి, పలు విషయాలు తెలుసుకున్నారు. నీటి సమస్య ఉపాధ్యాయులు తెలుపడం,అక్కడి నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు నాయకులు కొర్ర రాంసింగ్ పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రక